## 196. (749)

### “దేవుడు దేనికి శిల్పియు, నిర్మాణకుడునై యున్నాడో... ఆ పట్టణము కొరకు.. ఎదురు చూచుచుండెను” హెబ్రీ 11:10

పల్లవి: దేవుడొక నగరము మన కొరకై సిద్ధపరచుచుండె నుండుటకై మనము వెళ్ళెదం నిశ్చయముగా

1. మేలిమి బంగారము అద్భుత నగరం విలువైన రాళ్ళతో పునాది వేసెను
రక్తముచే శుద్ధులై క్షమించబడితిమి మనము వెళ్ళెదం నిశ్చయముగా నిశ్చయముగా ॥దేవుడొక॥
2. నగర ప్రాకారములు ఎత్తైనవి సూర్యకాంతములచే కట్టబడెను
ప్రభువే విమోచించి అధికారమిచ్చెను మనము వెళ్లెదం నిశ్చయముగా నిశ్చయముగా ॥దేవుడొక॥
3. ముత్యాల గుమ్మములు పంద్రెండు గలవు పన్నిద్దరు దూతలు అచ్చట నుండిరి
పరిశుద్ధ జీవితం నేర్పించెను ప్రభువు మనము వెళ్లెదం నిశ్చయముగా నిశ్చయముగా ॥దేవుడొక॥
4. ఆ నగర వీధులు మేలిమి బంగారం ద్వారములు ఎప్పటికి మూయబడవు
ఆర్భాటంతో ప్రవేశించి విజయోత్సవంబుతో మనము వెళ్ళెదం నిశ్చయముగా నిశ్చయముగా ॥దేవుడొక॥
5. గొఱ్ఱెపిల్ల సింహాసన మచ్చుటుండును ఆయనే దీపము నాలయమై యుండును
జీవ గ్రంథమందున పేరులున్నవనుచు మనము వెళ్ళెదం నిశ్చయముగా నిశ్చయముగా ॥దేవుడొక॥
6. జయవంతుల కొఱకే ఆ నగరం పాపాత్ములు ఆచ్చటకు వెళ్ళనేరరు
విజయుల మోదము క్రీస్తుని రక్తముచే మనము వెళ్ళెదం నిశ్చయముగా నిశ్చయముగా ॥దేవుడొక॥